01ATP06FF_01ATP06FF.qxd 06-07-2023 PM 11:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 07 జూలై 2023 పేజీలు : 04

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఉషశ్రీ చరణ్

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, అధికారులు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంకు ఈ నెల 08న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణం కంబదూరు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయుచున్న సభా ఏర్పాట్లను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశీల రఘురాంలు పరిశీలించి, సూచనలు, సలహాలు అందించారు.

చేసిన పనులకు బిల్లులు చెల్లించాం

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త

జిల్లాలో వివిధ శాఖల ద్వారా పలు అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించి ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా 492 పనులు పూర్తయ్యాయని ఇందులో 315 పనులకు బిల్లులు అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. అలాగే 230 పనులకు గాను 7.59 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. జిల్లా నీటి యాజమాన్యం సంస్థ, పంచాయతీరాజ్‌శాఖల ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి 29.03 కోట్లు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైనేజి పనులకు సంబంధించి 39.48 కోట్లు, ఉద్యానవన మొక్కలకు సంబంధించి ప్రభుత్వ పారదర్శక సూత్రాల మేరకు 10.64 కోట్లు, జిజిఐ 27 కోట్లు ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో చెత్త సేకరణ (ఎరువు మరియు పొడి, తడి చెత్త)కు 66 కోట్లు, ఇతర పనులకు 80 కోట్ల రూపాయలు, మొత్తం 80.88 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ పారిశుద్ధ్య, నీటి సరఫరాశాఖకు సంబంధించి జిల్లాలో 2023-24 సంవత్సరంలో జలజీవన్ మిషన్ పథకం కింద 587 బిల్లులకు గాను దాదాపు 9.14 కోట్ల రూపాయలతో మొత్తం ఖరు ్చ చేయడం జరిగిందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా జిల్లాలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లలో భాగంగా 38219 మంది లబ్దిదారులకు వివిధ నిర్మాణ స్థాయిని బట్టి దాదాపు 478.41 కోట్ల రూపాయల బిల్లులు మంజూరయ్యాయని, ఇందులో 263 మంది లబ్దిదారులకు ముఖ్యంగా మ్యాపింగ్, ఆధార్, ఇన్‌యాక్టివ్, తదితర కారణాల వల్ల లబ్దిదారులకు 187 కోట్ల రూపాయలు ఇకను ప్రభుత్వం ద్వారా విడుదల చేయాల్సి వుందని కలెక్టర్ తెలిపారు. వైఎస్ఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద 2016-17 నుండి 2019-2020 వరకు 4621 మంది లబ్దిదారులకు 14.91 కోట్ల మొత్తం బిల్లులు జనరేట్ చేయబడి సంబంధిత నిధులు విడుదల కావాల్సి వుందని కలెక్టర్ తెలిపారు.

ఏసీబీ వలలో అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్

సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ మూర్తి

- ఓ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు రూ.2 లక్షలు డిమాండ్

- రూ.1.30 లక్షలను రైటర్ అసిస్టెంట్ తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, జూలై 6 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జాయింట్ -1 సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణమూర్తి డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ మురళీ ద్వారా రూ.లక్ష.30 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెట్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ...అనంతపురం పట్టణంకు చెందిన రామ్మోహన్, అతని తమ్ముడు రవీంద్రనాథ్ కలిసి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర 1996లో 4.5 సెంట్లు స్థలం కొనుగోలు చేశారన్నారు. ఇద్దరు కలిసి కొమలా రెసిడెన్సి పేరుతో లాడ్జీని నిర్మించుకున్నారన్నారు. అయితే రవీంద్రనాథ్ గత నెల చనిపోయారని, అతని వాట కూడా రామ్మోహన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదని వాళ్ల బ్రదర్స్, సిస్టర్స్‌ను సబ్ రిజిస్ట్రార్ వద్దకు పిలుచుకు వచ్చారన్నారు. అప్పుడు సబ్ రిజిస్ట్రార్ ఆ డాక్యుమెంట్‌ను రిజిస్ట్రేషన్ చేయకుండా, పెండింగ్ డాక్యుమెంట్ కింద నమోదు చేసి రశీదు ఇచ్చారన్నారు. తర్వాత సబ్ రిజిస్ట్రార్ మీ స్థలంలోకి వచ్చి పరిశీలన చేస్తామని డాక్యుమెంట్ రైటర్, సబ్ రిజిస్ట్రార్ కలిసి ఆ స్థలం వద్దకు వెళ్ళి పరిశీలన చేశారని, అప్పుడు డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖర్ రావు బాధితుడిని రూ.లక్ష ఇవ్వాలని అడగగా....అప్పుడు సబ్ రిజిస్ట్రార్ కలుగుజేసుకొని కాదు రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. అడిగినంత ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌గా తాను చేయనని చెప్పినట్లు తెలిపారు. బాధితుడికి డబ్బు ఇవ్వడానికి ఇష్టం లేక కొన్ని రోజులు ఆటు వైపు వెళ్ళలేదన్నారు. కాశీ యాత్రకు వెళ్ళి తిరిగి వచ్చిన తర్వాత ఈనెల 5న రైటర్‌ని కలిసి నా పెండింగ్ డాక్యుమెంట్ ఏమైందని అడగగా...మీరు డబ్బు ఇవ్వలేదు కాబట్టి ఆయన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ని విడుదల చేయలేదని చెప్పినట్లు చెప్పారన్నారు. తర్వాత సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి అడగగా....రూ.2 లక్షలు ఇవ్వాల్సిందేనని చెప్పడంతో రూ.1.50 లక్షలు ఇవ్వడానికి రెడీ చేసుకుంటానని బాధితుడు చెప్పారన్నారు. బాధితుడు బుధవారం సాయంత్రం ఏసీబీ ఆఫీసుకు వచ్చి ఫిర్యాదు చేశారని, పరిశీలించి గురువారం ఉదయం కేసు నమోదు చేసి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చామన్నారు. బాధితుడు మొదట రైటర్‌ను కలుస్తారు. నువ్వే సబ్ రిజిస్ట్రార్‌ను కలువు అని చెప్పారని, అప్పుడు సబ్ రిజిస్ట్రార్ వద్దకు వెళ్ళితే ఏమైయా...ఇన్ని రోజులు ఎక్కడికి పోయావు అని అడిగి, సాయంత్రం 4 గంటలకు రామ్మని చెప్పారని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ చెప్పిన విధంగానే బాధితుడు సాయంత్రం రైటర్ ఆఫీసుకు వెళ్ళారని, అప్పుడు సబ్ రిజిస్ట్రార్ వద్దకు వచ్చారని.. మిగతా 4వ పేజీలో



డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖర్

రెడ్ హ్యాండెట్‌గా పట్టుబడిన రైటర్ అసిస్టెంట్ మురళీ

బడుగులకు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఎనలేనివి

జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూలై 6 ప్రభాతవార్త

జగజ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఎనలేనివని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా వైకాపా కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, బిసి కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జడ్జి కిష్టప్ప, నగర మేయర్ మహ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగ పరంగా దళితులు, అణగారిన వర్గాలకు హక్కులను కల్పిస్తే చట్టరూపంగా ఆ హక్కులను మార్చి అమలు పర్చడంలో డా.జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎంతో ఉందన్నారు. దళితులను చైతన్యవతం చేసి జాగృతివైపు జగ్జీవన్‌రామ్ మళ్లించారని కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్ అడుగు జాడల్లో నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, నాటక అకాడమి, రజక కార్పోరేషన్ చైర్మన్‌లు హరిత, మీసాల రంగన్న, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, అనుబంధ సంఘల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి, సీనియర్ నాయకులు ఎరిస్వామిరెడ్డి, పామిడి వీరాంజినేయులు, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

శ్రీసత్యసాయి జిల్లా, జులై 06, ప్రభాతవార్త ప్రతినిధి:

ముఖ్యమంత్రి వైఎస్.జనగ్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా పుట్టపర్తి విమానాశ్రయంకు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంరూ సమర్థవంతంగా పని చేసి ఎటువంటి లోట్లు పాట్లు లేకుండా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ వివిధ శాఖల జిల్లా అధికారులతో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భద్రతాఅధికారి రామకృష్ణా రెడ్డి ఇన్‌చార్జ్ డిఆర్ఓ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కాన్వాయ్ నందు వైద్యఆరోగ్యశాఖ స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని, ఫైర్ అధికారులు ఫైర్‌సేఫ్టీకి సంబంధించి హెలీప్యాడ్లనందు, కాన్వాయ్‌లో ఫైర్ వాహనాలను ఏర్పాటు చేయాలని, ఫుడ్‌సేఫ్టీ, పోలీస్ బందోబస్తు, పటిష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 8వ తేది ఉదయం 9:15 గంటలకు ముఖ్యమంత్రి పుట్టపిర్తి విమానాశ్రయం చేరుకుంటారని, ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా కళ్యాణదుర్గంకు బయలుదేరి వెళతారన్నారు. అనంతరం మధ్యాహ్నం 12:55 గంటలకు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ నందు ధర్మవరం రోడ్డు లో హెలీకాప్టర్ నుండి ఇడుపుల పాయ బయలుదేరి వెళతారని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుమునుపు మధ్యాహ్నం సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పి, ఎస్.వి.మాధవ రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్‌కుమార్, వివిధ పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

సూపర్ సిక్స్ పేరు చెప్పగానే వైసీపీలో వణుకు కనిపిస్తోంది

- ఆరు పథకాలకే వారిలో ఓటమి భయం పట్టుకుంది - మినీ మ్యానిఫెస్టోను జనంలోకి తీసుకెళ్లండి

- ఈ పథకాల వలన కలిగే లబ్దిని ప్రజలకు వివరించండి - మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశం

పాల్గొన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, జులై 6 ప్రభాతవార్త

ఇచ్చిన హామీల్లో కనీసం 20 శాతం కూడా అమలు చేయని వైసీపీ నాయకులకు టీడీపీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు పేరు చెబితే వణికి పోతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో కనగానపల్లి మండల నాయకులతో సునీత సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ (కుటుంబ సాధికార సారధులు)ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల నాయకులు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. రాజమండ్రిలో మహానాడు వేదికగా టీడీపీ అధినేతచంద్రబాబునాయుడు ప్రకటించిన మొదటి మ్యానిఫెస్టో గురించి వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి టిడిపి అధినేత చంద్రబాబు ఈ మినీ మ్యానిఫెస్టోను విడుదల చేశారని అన్నారు. ఇప్పటికే ఇందులో పొందుపరిచిన పథకాల మీద జనంలో చర్చ జరుగుతోందని అన్నారు. నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో బస్సు యాత్ర ద్వారా ప్రతి ఇంటికీ ఈ మ్యానిఫెస్టోను చేర్చే కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ అమ్మకు వందనం కార్యక్రమం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 1500 ఆర్థిక సాయం వంటి పథకాలు మహిళలకు ఎంతగానో ఆకర్షిస్తున్నాయన్నారు. అలాగేనిరుద్యోగ యువతకు 3వేల రూపాయల భృతి 20 లక్షల ఉద్యోగాలు రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం బిసిలకు రక్షణ చట్టం వంటి ఆరు అద్భుతమైన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సునీత అభిప్రాయ పడ్డారు. వీటిని ప్రజలకు వివరిస్తూ.. వాటి వన కలిగే లబ్ది గురించి చెప్పాలన్నారు. కార్యకర్తలు, నాయకులు వివిధ విభాగాల వారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.

మడకశిర వైసీపీలో కలవరం..

ఎమ్మెల్యే తిప్పేస్వామిపై వ్యతిరేకమా..? తలపుల నరసింహులుపై అభిమానమా..!

జిల్లాకు వచ్చిన ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహులు

మడకశిర టౌన్, జులై 6 ప్రభాతవార్త

సత్యసాయిజిల్లా మడకశిర నియోజకవర్గం వైసీపీలో స్వరం మారుతున్నట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యే తిప్పేస్వామిపై సొంత పార్టీనేతలు కార్యకర్తలు రోజురోజుకు వ్యతిరేకం కావడంతో 2024లో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తలుపుల నరసింహులు పేరు ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఈసారి మడకశిర నుంచి తలుపుల నరసింహులు పోటీ చేస్తారని, ఆ పార్టీ నేతలు కార్యకర్తలు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయోననే చర్చ.. నియోజకవర్గంలో జోరుగా జరుగుతోంది. నియోజకవర్గంలోని రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. వైసీపీ అభ్యర్థిగా తలుపుల నరసింహులను ఎంపిక చేసే అవకాశం ఉందని ఇప్పటికే ప్రజల్లో చర్చనీయాంశమైంది. అనంతపురం జల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహులు ఇప్పటికే ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యేను మారుస్తారని వదంతులు రావడంతో తమ వంతుగా ఇతరులు ఈ నియోజకవర్గంలో పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తలుపుల నరసింహులు ఇప్పటికే తనదైన శైలిలో కసరత్తు ప్రారంభించారు. కొద్ది రోజుల క్రితమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి తన బయోడేటాను విన్నవించుకోవడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితమే జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిను కలిసి తన బయోడేటా సమర్పించి మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. అయితే ఇద్దరితో ఆశీర్వాదం తీసుకున్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు తనదైన రీతిలో ముందుకు పోతు తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని స్థానిక నాయకులతో చర్చించి ముందుకు వెళ్తున్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఇప్పటికే అనంతపురం కార్పోరేటర్‌గా ప్రజలకు సేవలందిస్తూ వైసీపీ పార్టీకి పని చేస్తున్నారు. రాజకీయ అనుభవంతోపాటు రాష్ట్రస్థాయి నాయకులతో పరిచయం ఉన్నందువల్ల తాను మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి సీనియర్ నాయకులతో కార్యకర్తలతో వారంరోజుల కిందట కలిసి చర్చించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో అధికార పార్టీలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. నియోజకవర్గంలో తలుపుల నరసింహులు పర్యటించి వైసీపీ ముఖ్య నేతలతో కార్యకర్తలతో సమావేశమయ్యారు. అంతేకాకుండా మిగతా 4వ పేజీలో

నిరీక్షణ భరించలేక నిరసన బాట..!

- పరిహారం కోసం ఆందోళనకు దిగిన కుటుంబం - నిబంధనలు అతిక్రమించలేమంటున్న అధికారులు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రత్నకుమారి కుటుంబం నిరసన

తాడిపత్రి,జులై 6,ప్రభాతవార్త

మూడేళ్ల కిందట తాము ఓ వర్గం చేసిన దాడికి గురయ్యామని గుర్తించిన ఉన్నతాధికారులు జీవనోపాధి కోసం ఇస్తామన్న భూమిని ఇంత వరకూ ఇవ్వలేదని, ఇక నిరీక్షించలేమని కోనుప్పలపాడుకు చెందిన ఓ కుటుంబం బుధవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళకు దిగింది. 2020 మే నెలలో కోనుప్పలపాడులో జరిగిన ఓ దుస్సంఘటనపై స్పందించిన అప్పటి కలెక్టర్ గంధం చంద్రుడు బాధితురాలు రత్నకుమారి కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సాయంతో పాటు కొంత ప్రభుత్వ భూమిని కూడా ఇచ్చి ఆదుకుంటామని ప్రకటించిన విషయం విదితమే. అప్పటి నుంచి తమకు సాగు చేసుకోవడానికి తగిన భూమిని చూపమని రత్నకుమారి తన భర్త ఓబన్నతో కలిసి మండల, జిల్లా స్థాయి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కోనుప్పలపాడు పరిధిలో జీడీ పట్టా అయిన సర్వే నంబరు 158-బి లోని 5.54 ఎకరాల భూమిని తమకు ఇవ్వాలని రత్నకుమారి కుటుంబం కోరుతోంది. ఈ ప్రక్రియ పూర్తిచేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ బుధవారం రత్నకుమారి, ఆమె భర్త ఓబన్న, అత్త లీలావతి, మరిది లక్ష్మన్నలు పురుగుల మందు తీసుకొని వచ్చి యాడికి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. తహసీల్దార్ సీఎం పర్యటన విధుల్లో ఉండటంతో తమ నిరసనకు స్పందన లేదని ఓబన్న, లక్ష్మన్నలు కార్యాలయ సమీపంలోని చెట్లపైకి, కార్యాలయం పైకి ఎక్కి సమస్య పరిష్కరించకపోతే ఆత్మహత్యకు సిద్ధపడతామని ఆందోళన చేపట్టారు. సమాచారమందుకున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, ఏఎస్సై రామాంజినేయులు, డిప్యూటీ తహసీల్దార్లు బాలమ్మ, రాజ్‌కుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. తహసీల్దార్ అందుబాటులో లేరని, సోమవారం ఆయన వచ్చాక సమస్యకు పరిష్కారం చూపుతామని ఎస్సై వారికి హామీనివ్వడంతో నిరసన విరమించారు.

-ఇచ్చిన చోట తిరస్కరిస్తున్నారు

అలెగ్జాండర్,తహసీల్దార్, యాడికి.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ బంజరు భూమిని రత్నకుమారి కుటుంబానికి కేటాయించాలనే ఉద్దేశంతో కమలపాడు రెవెన్యూ గ్రామ పరిధిలో పరిశీలించాం. 10 ఎకరాల విస్తీర్ణమున్న అక్కడి సర్వే నం.4 లో వారికి ఇవ్వదలచుకున్న భూమిని చూపించాం. కానీ వారు కోనుప్పలపాడు పరిధిలోని సర్వే నం. 158-బి లోని 5.54 ఎకరాల భూమే తమకు కావాలంటూ పట్టుపట్టడంతో సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. సదరు భూమి కోనుప్పలపాడుకు చెందిన శ్రీనివాసరెడ్డి, శివరాంరెడ్డిల అనుభవంలో ఉంది. వారికి నోటీసులిచ్చి వారి నుంచి వెనక్కు తీసుకోవడం చట్ట పరిధిలో ఉన్నందున జాప్యం చోటు చేసుకుంది. దీంతో వారికి ప్రత్యామ్నాయంగా కమలపాడులో సాగుయోగ్యమైన భూమిని చూపించినా వారు తిరస్కరిస్తున్నారు.

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
రాయదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, ధర్మవరం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, కళ్యాణదుర్గం ఆర్.సి. ఇన్‌ఛార్జ్, రాప్తాడు, గోరంట్ల, గార్లదిన్నె, పెద్దవడుగూరు.
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 10-07-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9000931412
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనులకు రావాలి

బత్తలపల్లి, జులై 6 ప్రభాతవార్త

ఉపాధి కూలీలతో సమావేశమైన పిడి రామాంజనేయులు

మండలంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరై వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకోవాలని పిడి రామాంజనేయులు కూలీలకు సూచించారు. గురువారం కోడేకండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజైన పిడి మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంభం వందరోజుల పనిదినాలు పూర్తి చేసుకోవాలన్నారు. కూలీలకు పనులు కావాలంటే వెంటనే కల్పిస్తున్నామన్నారు. వర్షాకాలంలో సైతం కూలీలు పనులు లేకుండా ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం పనులు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. అంతకు ముందు ఆయన కూలీలతో వివిద అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏపిడి వెంకటాచలపతి, ఏపిఓ ఆదెప్ప, సర్పంచు బండి సరస్వతి, ఎంపిటిసి బండి రాములమ్మ, కూలీలు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటిరాబిస్ టీకాలు

బత్తలపల్లి, జులై 6 ప్రభాతవార్త

పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న ఏడి శ్రీనివాసులు

మండలంలోని పెంపుడు కుక్కలకు ప్రపంచ జూనోసిస్ దినోత్సవంను పురస్కరించుకుని యాంటిరాబిస్ టీకాలు వేసినట్లు స్థానిక పశువైద్యశాల ఏడి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని 46కుక్కలకు ఈ టీకాలు వేశామన్నారు. జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధిని జూనోటిక్ వ్యాదులు అని అంటారన్నారు. రాబిస్, ఆంత్రాక్స్, బ్రుసెల్లోసిస్, మెదడు వాపు, క్షయ మొదలగు వ్యాదులు జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తాయన్నారు. వీటి నివారణకు ప్రభుత్వ అనుమతితో ఉచితంగా టీకాలు వేశామన్నారు. పెంపుడు కుక్కలను పరిశుభ్రంగా వుంచడంతో పాటు నట్టల నివారణ, వ్యాది నివారణా టీకాలు వేయించుకోవాలన్నారు. దీంతో కుక్కల ఆరోగ్యం బాగుపడటమే కాకుండా మనుషులు క్షేమంగా వుండవచ్చునన్నారు. పెంపకందారులు కుక్కల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ వైద్యురాలు దివ్య, సిబ్బంది సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 13 నుండి ఎఫ్‌విఎఫ్ ట్వంటి20 క్రికెట్ టోర్నమెంట్

బత్తలపల్లి, జులై 6 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్‌లో ఈ నెల 13నుండి 16వ తేదీ వరకు ఎఫ్‌విఎఫ్ ట్వంటీ20 క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇర్ఫాన్, శంకర్‌ధావన్‌లు తెలిపారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 13న ప్రారంభమయ్యే టోర్నీలో విన్సెంట్ టీం, అన్నె టీం, మాంచూ టీం, విషా టీంలు పాల్గొంటాయన్నారు. 16వ తేదీన జరిగే ఫైనల్ మ్యాచ్‌కు ఆర్డీటి ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్, ప్రోగ్రాం డైరక్టర్ మాంచూఫెర్రర్, ఉమెన్ ఎన్‌పవర్‌మెంట్ సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, హెడ్‌కోచ్ యుగంధ్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. స్థానిక ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగే ఈ పోటీలలో క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సంక్షేమం అందించిన ముఖ్యమంత్రిని మరచిపోవద్దు

బత్తలపల్లి జులై 6 ప్రభాతవార్త

ప్రజలతో మాట్లాడుతునన కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎవ్వరూ మరచిపోవద్దని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలకేంద్రంలో గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డిలతో కలసి ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమపథకాలు అందుతున్నయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందకుంటే ఎందుకు అందలేదు అనేది వాలంటీర్లను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సంక్షేమ పాలన అని అన్నారు. ఏ ఒక్క అర్హుడిని విడిచి పెట్టకుండా పథకాలు అందించారన్నారు. అయినప్పటికి ప్రతిపక్షాలు ముఖ్యమంత్రిని విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్నాయన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి చేసిన మేలును గుర్తుంచుకుని తిరిగి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగాను, కేతిరెడ్డిని ఎంఎల్ఏగాను గెలిపించాలనా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అక్కిం కాశమ్మ, కోఆప్షన్‌మెంబరు కరింసాబ్, ఈడిగ కాశప్ప, జిక్రియ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

బత్తలపల్లి, జులై 6 ప్రభాతవార్త

వీరనారప్ప ఫైల్‌ఫోటో,ఊజిమాత్రలు మింగి మృతిచెందిన వీరనారప్పన

చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెందిన వ్యక్తి ఊజి మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తంభావురం గ్రామానికి చెందిన ముసుగు వీరనారప్ప(57) అనే వ్యక్తి వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరనారప్ప తన కుమారుడు, కుమార్తెల వివాహం, ఇంటి నిర్మాణం కోసం అప్పులు చేశాడన్నారు. చేసిన అప్పులు తీర్చలేక ఈ నెల 5న బుధవారం ఇంటిలో ఎవరికి చెప్పకుండా బత్తలపల్లికి వచ్చాడన్నారు. స్థానిక ఆర్డీటి కేర్ అండ్ సపోర్ట్ ఆసుపత్రి వద్ద ఊజి మాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు వారి కుటుంభ సభ్యులకు సమాచారం అందించి, వీరనారప్పను ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున 4గంటలకు మృతిచెందినట్లు తెలిపారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీహరి కోటకు ప్రత్యేక బస్సులు -డిపిటిఓ మధుసూధన్

పుట్టపర్తిటౌన్, జూన్ 06, ప్రభాతవార్త

శ్రీహరికోటలో రాకేట్‌లాంచింగ్‌ను వీక్షించుటకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ తెలియజేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ ఎల 13న శ్రీహరికోట నుండి ప్రతిష్టాత్మకంగా ఇస్రో సంస్థ చంద్రయాన్ 3 రాకెట్‌ను సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ నుండి అంతరిక్షంలోకి పంపుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు శ్రీ హరికోటకు జిల్లా నుండి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులను శ్రీ హరికోటకు పంపడానికి ముందుకు రావచ్చన్నారు. జిల్లాలోని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, మడకశిర డిపోల నుండి 13వ తేది ఉదయం నాలుగుగంటలకు ఎక్స్‌ప్రెస్, సూపల్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారు ఆయా డిపోల కౌంటర్లలో సంప్రదించి ముందుగా బుకింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

పాఠ్యపుస్తకాలకు సంబంధించిన ఇండెంట్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలి - డిఇఓ

కొత్తచెరువు, జులై 06, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయిజిల్లాలోని ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలకు సంబంధించిన ఇండెంట్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రసీదును సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు అందజేయాలని డిఇఓ మీనాక్షి తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలలో తరగతుల వారీగా ఫీజుల యొక్క వివరాలను నోటీసుబోర్డులో ప్రదర్శించాలని, ప్రభుత్వం నిర్ణయించి నిర్దిష్టమైన ఫీజులను మాత్రమే విద్యార్థుల తల్లిదండ్రులతో వసూలుచేయాలని, రసీదు లేకుండా వివిద యాప్‌ల కోసం అదనపు ఫీజులు వసూలు చేసినా అటువంటి పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. పాఠశాలలు ఇప్పటికే నిర్దిష్ట ఆదేశాలు ఇవ్వబడ్డాయని, విద్యార్థి సంఘాల నుండి కానీ, విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుండి ఫిర్యాదులు అందించిన యెడల విచారణలో ఆరోపణలు వాస్తవాలని తేలితే పాఠశాలలు రద్దు చేయబడతాయని హెచ్చరించారు.

తెదేపా చేపట్టిన ధర్నాను విజయవంతం చేయండి

పుట్టపర్తిటౌన్, జులై 06, ప్రభాతవార్త

మాజీ మంత్రి పల్లె

రైతులకు పంటల బీమా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తిలోని కలెక్టరేట్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పల్లె ఒక ప్రకటన విడుదల చేస్తూ, శుక్రవారం టిడిపి రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల బీమా అని మండలాలకు వర్తింపజేయాలని ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 32 మండలాలు ఉండగా కేవలం 14 మండలాలకే ప్రభుత్వం బీమా ప్రకటించిందని, పుట్టపర్తినియోజకవర్గంలో అయితే ఒక్క నల్లమాడ మండలం తప్ప మిగిలిన 5 మండలాలకు ఈ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందని విమర్శించారు. జిల్లాలో ఉన్న అధికార పార్టీ ప్రతినిధులు రైతులకోసం స్పందించాల్సి ఉందని, ముఖ్యమంత్రి 8వ తేదిన కళ్యాణదుర్గం పర్యటనకు వస్తున్నందున కరువు జిల్లా అయిన శ్రీసత్యసాయి, అనంతపురం ఉమ్మడ జిల్లాల ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని ఒప్పించి బీమా వర్తింపజేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగకుండా రైతులే తగిన బుద్ధి చెబుతారని, హెచ్చరించారు. నేడు జరిగే ధర్నాలో టిడిపి శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పల్లె పిలుపునిచ్చారు.

డిఇఓగా బాధ్యతలు చేపట్టిన మీనాక్షి

కొత్తచెరువు, జులై 06, ప్రభాతవార్త

పదవీ బాధ్యలు స్వీకరించిన డిఇఓ మీనాక్షి దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా డిఇఓగా మీనాక్షి తిరిగి బాధ్యతలుచేపట్టారు. గత నెల జూన్ 1వ తేదిన రామగిరి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె గాయపడిన విషయం పాఠకులకు విదితమే. దీంతో సెలవుపై ఉన్న ఆమె గురువారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును కలిసి ఆయన ఆదేశాల మేరకు కొత్తచెరువు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు తిరిగి డిఇఓ పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎడి-1 నాగరాజు, ఎడి-2 రామకృష్ణ, సమగ్రశిక్ష అధికారులు, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎంఇఓ జయచంద్ర, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆమె ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీసి పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మీనాక్షి మాట్లాడుతూ, విద్యాశాఖలో పని చేస్తున్న అధికారుల దీవెనలు, భగవంతును ఆశీస్సులతో ప్రమాదంనుండి బయట పడి కోలుకోవడం జరిగిందన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జులై 06, ప్రభాతవార్త

వైద్యసేవలు పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ దృశ్యం

పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తు డిఎంహెచ్‌ఓ దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి గురువారం కొత్తచెరువు మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను, 104, ఫ్యామిలీ ఫిజిషియన్ అమలుతీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 104 ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో ఎటువంటి లోటు ఉండకూడదని, ఇక్కడకు వచ్చిన ప్రతి రోగికి అన్ని రకాల మందులు, వసతి కల్పించాలని, వారి డేటా తప్పనిసరిగా నమోదు చేసి వారి యొక్క వివరాలను పూర్తిగా అప్‌లోడ్‌చేయాలని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. విద్య, వైద్యం విధానంలో ఎటువంటి రాజీ లేకుండా సకాలంలో మందులు ఇవ్వాలని,రోగులకు కావాల్సిన హైపర్‌టెన్షన్, థైరాయిడ్, షుగర్ టెస్టులు తప్పనిసరిగాచేయాలని, లోటు ఉంటే ముందస్తుగా తెలియజేసి రోగులను సకాలంలో హెచ్చరించి వారికి అందుబాటులో మందులు సమకూర్చాలని సూచించారు. పిల్లల ఆరోగ్యంపట్ల అశ్రద్ధ చూపరాదని, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు ఆదేశించారు. పిల్లలతో వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి వారికి మంచిపౌష్టికాహారం, మంచినీటి సదుపాయం,మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయా? లేవా? కనుగొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వారికి ఏదైనా సమస్య ఉంటే దగ్గరలోని సబ్ సెంటర్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఒక ఎంఎల్ హెచ్‌పి, ఒక ఎఎన్ఎం, ఆశావర్కర్లు, వీరికి అనుసంధానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ వి.కృష్ణారెడ్డి, డాక్టర్ నిఖేష్, సిహెచ్ఓ సల్మా, ఎఎన్ఎం ఈశ్వరమ్మ, డిఇఓ సందీప్, ఆశావర్కర్ చంద్రకళ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విద్యార్థులకు శ్రీరామరక్ష

తాడిమర్రి, జులై 6 ప్రభాతవార్త

దృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

జగనన్న సురక్ష పథకం కింద విద్యార్థులకు, ప్రజలకు పంపిణీ చేస్తున్న దృవీకరణ పత్రాలు ప్రజలకు శ్రీరామరక్ష అని వైకాపా నాయకులు అగ్రహారం ఓబిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను ప్రజలు ఒకరికొకరు తెలుసుకుని సురక్ష సర్టిఫికెట్లను తెచ్చుకుని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగించుకోవాలన్నారు. వీటి కాల పరిమితి నాలుగు సంవత్సరాల పాటు ఉంటుందని, ఈ మధ్య కాలంలో ఏదైనా అవసరం పడితే సచివాలయాలకు మీసేవా సెంటర్లకు వెళ్లాల్సిన పని ఉండదన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఓబిరెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, జిఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి శివారెడ్డి, తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ విజయలక్ష్మి, మాజీ సర్పంచు అగ్రహారం రాజేంద్రప్రసాద్, ఈఓఆర్డి సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉపాధిహామీ సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచు వెంకటనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘాల నాయకులు

పెనుకొండ, జులై 6 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నేతలు

దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభాకర్ అలియాజ్ పంచ్ ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ కూడలిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచ్‌ప్రభాకర్ దళితులను కించపరచడం సబబు కాదన్నారు. పంచ్‌ప్రభాకర్‌ను తక్షణం అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ డిఎస్‌పిలకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాష్ట్ర ఎమ్మార్పిఎస్ కార్యదర్శి రామాంజినేయులు, ఎస్సీ, ఎస్టీ డివిఎంసిఎ నెంబర్‌మూర్తి, బిజెపి రామకృష్ణ, సోమందేపల్లి సూరి, పెనుకొండ రవికుమార్, మునిమడుగు నరసింహులు, శెట్టిపల్లి సుధాకర్, తిమ్మాపురం నరసింహులు, కోనాపురం కొల్లప్ప, టెంపో శ్రీనివాసులు, కౌన్సిలర్ శేషాద్రి, మారుతి, పెడబల్లి వెంకటేషులు, రాంపురం ఈశ్వరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్ముతున్న మహిళ అరెస్టు

అగళి, జులై 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామానికి చెందిన సిద్దమ్మ కర్ణాటక మద్యాన్ని అమ్ముతుండగా ఆమె వద్ద నుంచి 100 రాజా విస్కీ కర్ణాటక మద్యం పాకెట్లతోపాటు 20 ఓల్డ్ టావెరిన్ మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐతోపాటు ఎఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ శివ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అక్రమంగా మద్యం అమ్మేవారితోపాటు అక్రమ ఇసుక రవాణా, పేకాట జూదం, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారితోపాటు ఆవులు, ఎనుములు లాంటి ట్రాక్టర్లు లాంటివి దొంగతనం చేసే వారిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉచితంగా జియో ఫోన్లు పంపిణీ

అగళి, జులై 6 ప్రభాతవార్త

మండలకేంద్రమైన అగళి జియో షోరూమ్ వారు అగళి శంకరేశ్వర స్వామి గుడి పూజారి మల్లేశప్పకు ఉచితంగా జియో ఫోన్‌ను జడ్పిటిసి ఉమేష్ ద్వారా పంపిణీ చేయించారు. జియో షోరూమ్‌లు ఎక్కడైతే ఉన్నాయో అక్కడంతా ఫోన్లు లేని ఒకరిద్దరికి ఉచితంగా అందజేయాలని జియో యాజమాన్యం నిర్ణయించింది. అందులో భాగగా ఉచితంగా ఫోన్లను అందజేసినట్లు జడ్పిటిసి తెలిపారు. జియో సేవలు మరింతగా విస్తరించాలని వారు కోరుకున్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

పెనుకొండ, జులై 6 ప్రభాతవార్త

బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

భారత ఉప ప్రధాని దళిత మేధావి బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాష్ట్ర ఎమ్మార్పిఎస్ కార్యదర్శి టి.రామాంజినేయులు, బిజెపి రామకృష్ణ, ఎంఎన్‌మూర్తి, సూరి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

బాబుజగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోశశిభూషణ్, పాలదుగు చంద్రశేఖర్, కన్నాస్వామి, పుల్లగూర శ్రీనివాసులు, రామలింగ, ఖన్నా,పెద్దన్న, ఆంధ్రూస్, నాగరాజు, జావేద్, ఆదిశేషు, రియాజ్, చంద్ర, బాలునాయక్, నారాయణనాయక్, గోనిపేట వెంకటేష్, రాము, నారాయణ, చంద్రమౌళి, రామాంజినేయులు, శేఖర్, రామాంజినేయులు యాదవ్, నాగరాజు, శ్రీనివాస్, నారాయణ, శ్రీనివాసులు, శరత్, చంద్రశేఖర్, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

కొనేదెట్లా.. తినేదెట్లా.. ఆకాశాన్నంటుతున్న టమోటా, పచ్చి మిర్చి ధరలు

- రైతులను నేరస్తులుగా చిత్రీకరించడం బాధాకరం

- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ

పెనుకొండ, జులై 6 ప్రభాతవార్త

టమోటా, మిర్చిలను చూపుతున్న సమితి

రాష్ట్రంలో టమోటా, పచ్చిమిర్చి, ఇతర నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని సామాన్యులు కొనేదెట్లా.. తినేదెట్లా అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ మండి పడ్డారు. గురువారం పట్టణంలోని ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకి విపరీతంగాపెరిగిపోతూన్నయన్నారు. సామాన్య ప్రజలు కూరగాయలు కొనలేక పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతు బజార్ల ద్వారా అతి తక్కువ ధరకే టమోటాలు విక్రయిస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా చర్యలు చేపట్ట లేదని ఆమె ఆరోపించారు. నిత్యవసర సరుకులు సామాన్య ప్రజలకు అందేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరవకొండలో శాంతియుతంగా రైతులు భీమా అడిగితే రైతులను నేరస్తులుగా చిత్రీకరించి అక్రమ కేసులు బనాయించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై పెట్టిన కేసులు తక్షణం ఎత్తి వేయాలని అలా చేసుకుంటే రైతులతో కలిసి జైలు భరోసా నిర్వహిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పంట నష్టపోయి రైతులందరికీ నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మాధవనాయుడు, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, త్రివేంద్రనాయుడు, కౌన్సిలర్ గీతాహనుమంతు, బాలాజీ నాయక్, పోతన్న రాజేష్, మంజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

పావగడ, జులై 6 ప్రభాతవార్త

పావగడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిలార్లహళ్లి గ్రామానికి చెందిన భీమప్ప (62) గురువారం ఉదయం 9:30 గంటల సమయంలో తన పొలంలో చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి బ్యాంకుల్లోనూ, ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకున్నాడని ఈ విషయంపై ఇంటిలో ఎప్పుడు చర్చించుకునే వారని అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతెలియని స్థితిలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఉరివేసుకుని కెపిటిసిఎల్ ఉద్యోగి ఆత్మహత్య

పావగడ, జులై 6 ప్రభాతవార్త

ఆత్మహత్య చేసుకున్న కెపిటిసిఎల్ ఉద్యోగి

పావగడ పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో బెంగుళూరులో కెపిటిసిఎల్‌లో పని చేస్తున్న మంజునాథ్ (30) ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు పావగడ తాలూకా వైయన్ హోసకోటె గ్రామానికి చెందిన వాడని బెంగుళూరులో ఈస్ట్ డివిజన్ బెళ్లందురులో సహాయక జూనియర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండేవాడన్నారు. బుధవారం రాత్రి బెంగుళూరు నుంచి పావగడకు చేరుకుని వైఎన్ హోసకోటె బస్సు సౌకర్యం లేదని ఓ ప్రైవేట్ లాడ్జిలో గదిని అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. వివాహ విషయంలో జీవితంపై వరక్తి చెంది చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టంకు తరలించి మృతిని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

మడకశిర పట్టణంలో జరిగే ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

- సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్

మడకశిర టౌన్, జులై 6 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సత్యసాయిజిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్

మడకశిర పట్టణంలో ఈ

కొత్త మెనూను అమలు చేయకుంటే చర్యలు తప్పవు

ప్రతి వార్డెన్ స్థానికంగా నివాసం ఉండాలి - వార్డెన్లకు ఎస్సీ వేల్ఫేర్ జేడీ మదుసూధన్‌రావు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జూలై 6 ప్రభాతవార్త

నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గురువారం అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్ వార్డెన్లతో జేడీ మదుసూధన్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ....నూతన విద్యా సంవత్సరంలో ఎస్సీ హాస్టల్స్‌లో ఈనెల 15 లోపు రెన్యూవల్ అడ్మిషన్లు, 25వ తేదీ లోపు ఫ్రెస్ అడ్మిషన్లను వంద శాతం పూర్తి చేయాలన్నారు. 30న హాస్టల్ అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే కొత్త మెనూను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని, అలాగే మెడికల్ క్యాంపు కూడా నిర్వహించాలన్నారు. ఏఎస్‌డబ్ల్యూవో ప్రతి మంగళ, బుధవారం రెండు హాస్టల్స్, సచివాలయాలను తనిఖీ చేసి నివేదిక అందజేయాలన్నారు. హాస్టల్స్‌ను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి గురువారం సమావేశం నిర్వహిస్తామన్నారు. హాస్టల్స్‌కు స్థానిక ప్రజా ప్రతినిధులను, అధికారులను ఆహ్వానించాలన్నారు. తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి లేని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇక నుంచి హాస్టల్స్‌ను విస్తృతంగా తనిఖీలు చేస్తానని, ఎవ్వరైనా విధులు పట్ల నిర్లక్ష్యం చేసినా, కొత్త మెనూ పాటించకపోయినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతపురం హాస్టల్స్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాము నాయక్ వార్డెన్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జేడీ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో రాధిక, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్, తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో ఫక్కీరయ్య, వార్డెన్లు, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్లతో మాట్లాడుతున్న జేడీ మదుసూధన్‌రావు

సీఎం జగన్ స్వాగత పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

వైఎస్ఆర్ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ జిల్లా గ్రంథాలయంలో చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద యల్‌యం మోహన్‌రెడ్డితో కలిసి పోస్టర్ రిలీజ్ చేసి వారు మాట్లాడుతూ.. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని అవినీతికి తావు లేకుండా పేద ప్రజలకు మూడు లక్షలు పైబడి ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదవారికి అందించిన దేశములో ఏకైక ముఖ్య మంత్రి జగన్ అలాంటి ముఖ్యమంత్రి మరొక సారి సీఎంగా రావాలని అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్య క్షులు ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎల్ఎం మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన వ్యక్తి డా.వైఎస్ఆర్

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు అమెరికాలోని ఫినిక్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి వెఎస్ఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్థాయిగా నిలిచి పోయిన వ్యక్తి డా.వైఎస్ఆర్ అని పేద వాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తి, తెలుగు వారికి బ్రాండ్ అంబాసిడర్ ఆయన అన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోతారు. దేశంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అని తండ్రి బాటలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు. సంక్షే మం కోసం రాజశేఖర్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే సీఎం జగన్ వంద అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

- నాబాడు డిడిఎం కె.అనురాధ

మాట్లాడుతున్న డిడిఎం కె.అనురాధ

పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో నాబార్డు డిడిఎం కె.అనురాధ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారు నగదు రహిత లావాదేవీలు ఆవస్యకత ఎలా జరపాలని నాబార్డు సహకారంతో 15లోలు విలువ చేసే మొబైల్ ఏటిఎం ఏర్పాటు చేసి వాటి ద్వారా నగదు విత్‌డ్రా చేయడానికి, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల, గృహ నిర్మాణాలకు, కొనుగోలుకు బ్యాంకు గ్యారెంటీ కలిపి సౌకర్యం కల్పిస్తామని ఆమె తెలిపారు. అనంతరం మేనేజర్ సునిత మాట్లాడుతూ.. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారు తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తామని, బ్యాంకు అభివృద్ధికి రైతులు తోడ్పాటు అందించాలన్నారు. వ్యవసాయ, బంగారు రుణాలు అంతేకాకుండా వెహికల్ లోన్స్ కూడా ఇస్తామని, జులై నెల నాబార్డు స్థాపించిన సందర్భంగా ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఇఒ సూర్యనారాయణరెడ్డి బ్యాంకు అసిసెంట్ మేనేజర్ బి.కంబగిరి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని కలిసిన రూరల్ మండల నాయకులు

అనంతపురం అర్బన్, జులై 6 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం నియోజకవర్గానికి నాలుగు పంచాయితీలున్నాయి. ఈ సందర్భంగా పార్టీ బలోపే తానికి తీసుకోవలసిన చర్యల గురించి, రూరల్ నాయకులతో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి చర్చించారు. కార్యక్రమంలో అనంతపూర్ రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు మట్ట కేశవ్, వడ్డే రమణ, వడ్డే వేణు, వడ్డే దుర్గ, మట్టా కిరణ్, తెలుగు యువత నాయకులు బంగి నాగ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌చౌదరితో రూరల్ మండల నాయకులు

పెద్దనాగముని కుటుంబానికి అండగా ఉంటాం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బోయ వీధిలో అనారోగ్యంతో గురువారం మృతి చెందిన పెద్ద నాగముని పార్థివ దేహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు వెళ్లి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అండగాఉంటుందన్నారు. ఆయన వెంట సి.వెంకటేష్, మాజీ ఎంపిటిసి కుళ్లాయ్ప, కాయల సురేష్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మహ్మద్‌గౌస్, ముంతా వెంకటేష్, చిన్న ఎరిస్వామి, నాగేంద్ర, బెస్త ఓబులేసు, బజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్ద నాగమునికి నివాళులు అర్పిస్తున్న దండు శ్రీనివాసులు

ధర్నాను విజయవంతం చేయండి

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి మంజూరు చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు మండల వ్యాప్త ంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు.

దండు శ్రీనివాసులు

ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రండి

అనంతపురం టీడీపీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, జులై 6 ప్రభాతవార్త

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడి విడుదల చేయా లని నేడు (శుక్రవారం) జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, రతైలు తరలి రావాలని అనంతపురం టీడీపీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు.

డేగల కృష్ణమూర్తి

బికే పార్థసారథిని కలసిన రూరల్ టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, జూలై 06 ప్రభాతవార్త:

టా తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికే పార్థసారథిని రాప్తాడు నియోజకవర్గ బిసి సెల్ ఉపాధ్యక్షులు గంగవరం అంజినేయులు, రూరల్ మండల కన్వీనర్ జింకా నూర్యనారాయణ, కుమ్మర శాలివాహన సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ పోతలయ్య,హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ భానుకోట రామాంజినేయులు, రాష్ట్ర డైరెక్టర్ ఓబుళపతి,రాప్తాడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మలరాయుడు,టిడిపి నాయకులు కుమ్మర కిట్టా,సంగాల శ్రీనివాసులు,భాను గోట నాగరాజు గురువారం ఆయన నివాసంలో మర్యాద పుర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి ధన్యవాదాములు తెలియజేశారు.ఈ సందర్భంగా బికే పార్థసారధి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బిసిలంతా సమైక్యత ఉండి తెలుగుదేశం పార్టికి అండగా ఉండి పార్టీ గెలుపుకు పాటుపడాలని కోరారు.

బికే పార్థసారథికి ధన్యవాదాలు తెలుపుతున్న రూరల్ టిడిపి నాయకులు

ప్రజలందరికి రక్ష జగనన్న సురక్ష పథకం

జడ్పిటిసి భాస్కర్,సర్పంచు పార్వతి

బుక్కరాయసముద్రం, జూలై 6 ప్రభాతవార్త

ప్రజలందరికి రక్ష జగనన్న సురక్ష పథకమని జడ్పిటిసి నీలం భాస్కర్,సర్పంచు పార్వతి అన్నారు. గురువారం బుక్కరాయ సము ద్రం పంచాయితీ పరిదిలోని అనంతసాగర్ కాలని లోని సచివాల యం 3 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం బుక్కరాయ సముద్రం గ్రామ సర్పంచు పార్వతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు జడ్పిటిసి భాస్కర్ మాట్లడుతు ఐదున్నర కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కష్ట సుఖాలు తెలిసిన నాయకుడు మన ము ఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ ఒక్కరు మాకు అర్హత ఉండి పథకాలు అందడంలేదు అనే మాట రాకుండా ప్రతి కుటుంబం లోను ఆనంద వెలుగులు చూడాలనే ఆకాంక్షతో పాలన సాగిస్తూ ఉన్నారు. ప్రజలెవరూ ఏ ఇబ్బంది పడకుండా తమకు కావలసిన సేవలను ఉచితంగా పొందాలనే గొప్ప సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగ చేపడుతున్న కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమన్నారు.అనంతరం సర్పంచు పార్వతి మాట్లడుతు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండ వారికి అవసరమైన 11 రకాల సేవలను ప్రజ లందరు ఉపయోగించుకోవాలన్నారు.సర్టిఫికెట్లు పొందడానికి ఎవ్వరికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరంలేదు ఉచితంగనే మీకు అవసరమైన సర్టిఫికెట్లు పొందవచ్చనన్నారు.ఇందులో 141 దరఖాస్తులు చేసుకోగా అందులో వివిద రకాల సేవలకు సంబందించి 123 సర్టిఫికెట్లను అందజేయడం సరిగిం దన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్,రమాదేవి, యుఒఆర్‌డి దామోదరమ్మ, వైస్ సర్పంచు వరలక్ష్మి,డీలర్ రాజారెడ్డి,సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిదులు

ఉర్దూ స్పెషల్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేయాలని వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉర్దూ స్పెషల్ ఆఫీసర్, ఎస్‌సిఈఆర్‌టిలో ఉర్దూ లెక్చరర్ పోస్టు, ప్రతి జిల్లాలో ఉర్దూ స్పెషల్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ (రూట) అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు లయన్ ఇమామ్‌బాషా, సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫైరోజ్ అహ్మద్‌లు సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ పోస్టుల భీర్తతో సమగ్ర కార్యచరణతో ఉర్దూ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు, మాడ్యూల్స్ తయారీ, పాఠ్యపుస్తకాల తయారీ, ఉర్దు మీడియం పాఠశాల, కళాశాలల విద్యార్థుల సమస్త సమాచారం వారి సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు రూపొందించేందుకు ఎంతో మేలు చేకూరుతుందని వారు విజ్ఞప్తి చేశారు.

రాయితీపై కంది విత్తనాల పంపిణీ..

రాప్తాడు, జులై 6 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు.. మండల పరిధిలోనే బొమ్మేపర్తి గ్రామ రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం రైతులకు సబ్సిడిపై అందిస్తున్న కంది విత్తనాలను రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి చేతులు మీదుగా రైతులకు అంద జేయడం జరిగింది. ఈ సందర్భ ంగా ఎంపిపి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులు అయిన రైతులకు అందరికీ కంది విత్తనాలు పంపిణీ చేయాలి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ సర్పంచు అశ్వర్థప్ప, స్థానిక వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు, రైతు భరోసా సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంది విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి

- ఆగస్టు 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు యాత్ర - అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయండి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అనంతపురం కల్చరల్, జులై 6 ప్రభాతవార్త

దేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రాన్ని సీఎం జగన్ సర్వనాశనం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మండి పడ్డారు. ఈ మేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఇతర వామపక్ష పార్టీల నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహ ించారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతి సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నాడని, ఆ క్రమంలోనే ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. అంతేకాకుండా రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహిస్తున్న సిబిఐ, ఇన్కమ్ ట్యాక్, న్యాయసేవా సంస్థలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను మోదీ తన సొంత పార్టీ ప్రయోజనాల కోసం అప్రతిష్టపాలు చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాడని ప్రాంతీయ పార్టీలను బ్లాక్ మెయిల్ చేసే పద్ధతిలో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నాడని ఏకరువు పెట్టారు. రాష్ట్రంలో సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి ఎలాంటి అభి వృద్ధి లేకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ పరిపాలన కొన సాగిస్తున్నాడని రోడ్లు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఏ మాత్రం చేపట్టలేదని ఆగ్ర హం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో కలి సొ చ్చే అన్ని రాజకీయ పార్టీ లను, ప్రజా సంఘాలను కలుపుకుని అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరు స్తామన్నారు. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల్లో సభలు, రౌండ్ టేబుల్ సమా వేశాలు, రోడ్‌షోలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారంచే స్తా మన్నారు. ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 6 వరకు 26 జిల్లాల్లో కొనసాగే ఈ కార్యక్రమానికి అన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తమ సహకారం అందించాలని, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, శ్రీరాములు, నారాయణస్వామి, చిన్నప్పయాదవ్, రాజేష్‌గౌడ్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీర నారప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్

- ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ డి.రవిరాజు

గార్లదిన్నె, జులై 6 ప్రభాతవార్త

గార్లదిన్నె అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి డా.బాబుజగ్జీవన్‌రామ్ అని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర చైర్మన్ డి.రవిరాజు పేర్కొన్నారు. గురువారం డా.బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అతి చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొని, స్వాతంత్ర్య పోరాటంలో నాయకత్వం వహించి సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, వారిలో చైతన్యం తెచ్చేందుకు అనేకమైన పోరాటాలు చేసిన పోరాట యోధుడు డా.బాబుజగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగపరంగా దళితులకు, అణగారిన వర్గాలకు హక్కులు కల్పిస్తే అని చట్టపరంగా మార్చి అమలు పరచడంలో అనేక కష్టాలు ఎదుర్కొని, దళితులను చైతన్యవంతం చేసి జాగృతి వైపు నడిపించిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్‌కు దక్కుతుందన్నా రు. ఈ కార్యక్ర మంలో ఎమ్మా ర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శిచిన్న పెద్దన్న బిఏ ఎస్ఎస్ వ్యవస్థా పకులు రాచపల్లి నాగభూషణ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్ర పాడు రమణ జేఏసి గౌరవ సలహాదారులు చెన్నంపల్లి ఓబులేసు ఎమ్మార్పిఎస్ నాయకులు సత్యమయ్య, సంజీవులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మినీ సబ్ జూనియర్ సాఫ్టబాల్ జాతీయ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

మిని సబ్ జూనియర్‌సాఫ్టబాల్ జాతీయ టోర్నమెంట్‌లోకేంద్రీయ విద్యాలయ (ఎస్కెయూ క్యాంపస్) విద్యార్థి ప్రతిభ కనబరిచారని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్.ఖరీంఖాన్ తెలిపారు. 2023 జూన్ నెల 6 నుంచి 8వ తేది వరకు అనంత క్రీడా ఆర్‌డిటి మైదానంలో మినీ సబ్ జూనియర్ సాఫ్టబాల్ జాతీయ టోర్నీ జరిగింది. 12 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అండర్-13 బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించుకున్నారు. ఈ జట్టులో కేంద్రీయ విద్యాలయ చెందిన విద్యార్థి కె.ఎస్.హరేంద్ర నాథ్‌ప్రాతినిధ్యం వహించి అత్యంత ప్రతిభ కనబరిచినం దుకుగాను కేంద్రీయ విద్యాలయం తరుపున ప్రిన్సిపాల్ ఎన్.ఖరీంఖాన్ విద్యాలయ స్టాఫ్, అనంతపురం సాఫ్ట్ బాల్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఆర్టిసి గ్యారేజీలో అగ్నిమాపక నివారణపై అవగాహన

అనంతపురం న్యూటౌన్, జులై 6 ప్రభాతవార్త

అనంత జిల్లా ఆర్టిసి గ్యారేజీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ ఏడిఎఫ్‌కె లింగమయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాన్ని గురువారంనిర్వహించారు. ముందుగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని నివారించడానికి నియ ంత్రణ సిలిండర్లను ఏ విధంగా వాడాలి, వివిధ అగ్నిమా పక నియంత్రణ పరికరాలను ద్వారా వారికి డెమో చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలలో ఎటువంటి ఆయిల్‌తో నిండిన బట్టలు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ పరికరాలను ఉపయోగించేటప్పుడు నాణ్యమైన కేబుల్‌ని వాడాలన్నారు. నియంత్రణ పరికరాలను అప్పుడప్పుడు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి గ్యారేజ్, ఇన్‌చార్జ్ ఇక్బాల్, ఫైర్ సిబ్బంది ఎం.రమేష్, బాల, వెంకటయ్య, తిప్పేస్వామి, ఎల్ఎఫ్ కృష్ణకుమార్, ఆర్టిసి డిపో మేనేజర్ రాంభూపాల్, ఆర్టిసి గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జగనన్న సురక్ష సేవలు సకాలంలో అందించాలి

- రాప్తాడు ఎంపిపి

రాప్తాడు, జులై 6 ప్రభాతవార్త

గురువారం మండల పరిధిలోనే గాండ్లపర్తి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. అర్హత ఉండి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పోతే అలాంటి వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ది చేకూర్చాలన్నారు. గతంలో కాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు కావాలంటే ఎంతో ఇబ్బంది పడాల్సి వచ్చేది కానీ ఇప్పుడు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వచ్చి ఏ సర్వీస్ చార్జీలు లేకుండా అవసరమైన సర్టిఫికెట్లను (జనన, మరణ, కుల, ఆదాయ మొదలైన 11 రకాలు) అక్కడే అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురించి, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించే 11 రకాల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జగనన్న సురక్ష క్యాంప్‌లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి సకాలంలో ప్రజలకు సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అర్హులు అయిన లబ్దిదారులకు కుల ఆదాయ తదితర ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ శేఖర్, స్థానిక ఎంపిటిసి రాముడు, సర్పంచు చిన్ని కృష్ణారెడ్డి, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఎంపిడిఓ సాల్మన్‌రాజ

04ATP06_04ATP06.qxd 06-07-2023 PM 11:45 Page 1

ఏపిలో సంక్షేమ పథకాలు దేశానికే తలమాణికం

- ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

మహిళకు దృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, నాయకులు

మాట్లాడుతున్న జిల్లా సేవా దళ్ అధ్యక్షులు వేణు

సోమందేపల్లి, జులై 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే తలమాణికమని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గురు వారం సోమందేపల్లిలోని సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సభకు గంగాదేవి, నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో ప్రజా కర్షక, ప్రజోపయోగ సంక్షేమ పథకాలు జనాభాలో 80 శాతానికిపైగా అందుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి జగనన్న సురక్ష పథకం ద్వారా 12 రకాల దృవపత్రాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాల న్నారు.

చంద్రబాబుపై సత్యసాయి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు ఫైర్ : మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై సత్యసాయి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వేణు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఫైర్ అయ్యారు. ఏపిలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా 175కి 175 సీట్లు వై0కాపా గెలుస్తుందన్నారు. చంద్రబాబు, పవన్ లతోపాటు మరో 10 మంది నేతలు కలిసి వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని జగన్ ఒక్క మగాడిలా మరోసారి అధికార పీఠాన్ని అధిష్టించడం ఖాయమన్నారు. కార్యక్ర మంలో ఎంపిపి గంగమ్మ వెంకట రత్నం, జడ్పిటిసి డిసి అశోక్, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డి నాగరాజు, పంచాయితీ కార్యదర్శి నాగముని, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, ప్రజలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మంచి జరిగిందంటేనే వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆదరించండి

- జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

గ్రామస్తులకు దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, జూలై 6 ప్రభాతవార్త

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మీ ఇంటిలో మంచి జరిగిందని అనుకుంటేనే మరోసారి వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని జూటూరు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభు త్వంలో ప్రతి పేదకు మంచి జరిగిందన్నారు. కష్టకాలంలో మంచి చేసిన వారిని మర్చిపోకూడదని మంచిని మరిచిన వారిని దేవుడు కూడా కాపా డలేరన్నారు. జూటూరు జె.సి సోదరుల సొంత గ్రామం కావడంతో జె.సి సోదరులపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. సొంత గ్రామంలోని ఎస్‌సి, బిసిలకు చెందిన పేద రైతుల నుండి 300 ఎకరాలను జె.సి సోదరులు అక్రమంగా లాక్కున్నారన్నారు. అడిగిన వారికి 30 వేలు ఇచ్చి డోజర్‌లతో పేదల పొలాలను కలుపుకున్నారన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రతిసారి తనపై 60 కేసులు వున్నాయని అంటున్నాడని మోసం చేసిన వారిపై కేసులు గాక ఏముంటాయని ప్రశ్నించారు. జె.సి సోదరులు రాజకీయ పలుకుబడితో బయట తిరుగుతున్నారు గానీ జైలులో వుండాల్సిన వారన్నారు. జె.సి సోదరులకు భయపడి 30 ఏళ్లు అధికారం కట్టబెట్టారని ఇప్పటికీ జూటూరులో వారంటే చాలా మంది భపడుతున్నారన్నారు. భయంతో కొంత మంది వారి దగ్గర బాని సల్లా బ్రతుకుతున్నారన్నారు. ఒకసారి వారిని ఎదిరించి కనీసం మీ పిల్లలకైనా బానిసత్వం నుండి విముక్తి కలిగిం చాలని ఆయన కోరారు. అనంతర ం గ్రామస్తులకు ప్రభుత్వం జారీచేసిన దృవీకరణపత్రాలను అందచేశారు.

శవాలపై రాజకీయం తగదు – వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య : శవాలపై రాజకీయం తగదని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. జూటూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్య క్రమంలో భాగంగా ఆయన మాట్లా డుతూ తాడిపత్రి సిఐ ఆనందరావు కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహ త్య చేసుకుంటే దానికి రాజకీయ రంగు పులిమి శవాలపై రాజకీ యాలు చేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి చూస్తు న్నారన్నారు. 30 ఏళ్లుగా అధికా రంలో వుండి సొంత గ్రామం అభివృద్ధి మరిచారన్నారు. జూటూరు పొలాల్లో, గ్రామంలో ఎక్కడ చూసినా ముళ్ల పొదలు దర్శనమి స్తున్నా యన్నారు. లోకేష్ పాదయాత్రతో చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో పాదం మోపడంతో కరువు ఛాయలు అలుముకు న్నా యని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఉపాధి హామీ రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిపి రామిరెడ్డి, ఎంపిటిసి అనిల్‌కు మార్‌రెడ్డి, వైసిపి నాయకులు రంగారెడ్డి, పెద్దిరెడ్డి, వినయ్ కుమా ర్‌రెడ్డి, రామ్మో హన్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, జులై 6 ప్రభాతవార్త

జగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను గురువారం కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి కార్యకర్తలను, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు, గొప్ప సంఘ సంస్కర్త అయిన జగజ్జీవన్‌రామ్ వెనుక బడిన వర్గాల ఆశాజ్యోతి బాపూజీగా పేరొందిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. భారత పార్లమెంట్‌లో 40 సంవత్సరాలపాటు వివిధ శాఖల మంత్రిపదువులు నిర్వర్తించడమే కాక ఉప ప్రధానిగా దేశానికే సేవ చేశారన్నారు. అంటరానితనం, సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర వహించారన్నారు. తాను పనిచేసిన పదవులకు గుర్తింపు తీసుకొచ్చారని, హరిత విప్లవం ద్వారా వ్యవసాయాన్ని ఆధు నీకరించడంలో ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరికి సాధిక్, పిక్కిలి శంకర, గంగాధర, శానులు పాల్గొన్నారు.

తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, జులై 6 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు డాక్టర్ తరిమెల అమర్ నాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులను నియజకవర్గ శాసనసభ్యులు జొన్నలగడ్డ పద్మావతి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కనుంపల్లి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయి సన్నిధిలో అమెరికా భక్తుల సంగీత కచేరి

సంగీతకచేరి నిర్వహిస్తున్న జోన్-I అమెరికా సాయిభక్తులు

సత్యసాయి మహాసమాధి వద్ద ఫోటో దిగుతున్న అమెరికా మహిళా భక్తులు

పుట్టపర్తి, జులై 06, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయంలో అమెరి కాకు చెందిన సాయిభక్తుల సంగీత కచేరి భక్తుల్ని మైమరిపించింది. గురు వారం నాడు అమెరికాకు చెందిన 200 మందికిపైగా భక్తులు కచేరి సంగీత విభావరి నిర్వహించారు. సత్యసాయి వైభవాన్ని కీర్తిస్తూ పాశ్చాత్య భారతీయ సంస్కృతీ బాణీలలో సంగీత కచేరి భక్తి గేయాలు పనులు చేశారు. జోన్ వన్ అమెరికా సాయి భక్తులే కాక గ్లోబల్ కౌన్సిల్ సాయిభక్తులు దేశ విదేశీ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదేశీ భక్తులకు బాబా చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

రేపు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాక

-ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్‌పి

సత్యసాయి విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి, ఇతర ఉన్నతాధికారులు

పుట్టపర్తి, జులై 06, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్మహన్ రెడ్డి ఈ నెల 8వ తేదిన పుట్టపిర్తకి విచ్చే స్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరు ణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. గురువారంరెన్యూ, పోలీస్, విమానాశ్రయం, ఆయా శాఖల అధికారులతో కలిసి శ్రీ సత్యసాయి విమా నశ్రయంలో వారు పర్యటించారు. అనంతపురం జిల్లా కల్యాణ దుర్గంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటారు. అదే రోజు ప్రత్యేక విమానంలో సత్యసాయి విమానాశ్రయం చేరుకొని ఇక్కడి నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో కళ్యాణదుర్గం వెళతారు. శనివారం ఉదయం 08:30 గంటలకు విజయ వాడలోని గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి, 09:30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరకుంటారు. 09:45కు ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలీ కాప్టర్ ద్వారా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం బయలుదేరి వెళ్తారు. అక్కడ కార్యక్రమాన్ని ముగిం చుకొని మధ్యాహ్నం 12:15 గంటలకు హెలీకాప్టర్ ద్వాఆర ఇడుపులపాయకు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శ్రీసత్యసాయి విమానాశ్రయాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి అధికారులను అప్రమత్తం చేశారు.

మడకశిర వైసీపీలో కలవరం..

(మొదటి పేజీ తరువాయి) నియోజకవర్గంలో అసమ్మతి, అసంతృప్తి, అవినీతిలేని ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలు పొందుతానని తలుపుల నరసింహులు నాయకులు, కార్యకర్తలను కోరినట్లు సమాచారం. ఏది ఏమైనా నియోజకవర్గంలో తలుపుల నరసింహులు అభ్యర్థిగా ఉంటారనిచెప్పడంతో ఎలాంటి సందేహం లేదని రాజకీయం విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో కొందరు నాయకులు, కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో నరసింహులు మద్దతిస్తామని ప్రకటించినట్లు సమాచారం. కొన్ని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు స్థానిక నేతలు ఎమ్మెల్యేపై పరోక్ష విమర్శలు చేశారని విశ్వసనీయ సమాచారం. వైసీపీపై అసమ్మతి కాదంటూనే ఎమ్మెల్యే తిప్పేస్వామిపై అసంతృప్తి వెళ్లగక్కారు. నియోజకవర్గంలోని కార్యకర్తలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఎమ్మెల్యేపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, వైసీపీ పార్టీని బలహీన పరుస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే తిరుపతిలో ఇన్‌చార్జ్ మంత్రి పెద్దారెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు వెళ్లి తమ గోడు ను విన్నవించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికు మంచి పేరు వచ్చేలా పనిచేయడం లేదని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించినట్లు సమాచారం. మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామిని తలుపుల నరసింహులు వైసీపీ నుంచి టికెట్ లభించే అంశంపై నియోజకవర్గంలో గుసగుసలు మొదలయ్యాయి.

ఏసీబీ వలలో అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్

(మొదటి పేజీ తరువాయి) , సబ్ రిజిస్ట్రార్ రూ.2 లక్షలు డిమాండ్ చేస్తున్నారని రైటర్ చెప్పడంతో బాధితుడు రూ.లక్ష,30 వేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారన్నారు. అప్పుడు సబ్ రిజిస్ట్రార్ డబ్బును రైటర్‌కు ఇవ్వాలని చెప్పారని, రైటర్ వద్దకు వెళ్ళితే తన అసిస్టెంట్ అయిన కృష్ణ మురళీకి ఇవ్వమని చెప్పారని, అతను డబ్బు తీసుకొని లెక్క పెట్టుకుంటుండగా తాము ఆ ముగ్గుర్ని రెడ్ హ్యాండెట్‌గా పట్టుకున్నామన్నారు. వీరిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని, కర్నూల్ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు.

గతంలో కూడా ఒక సారి ఏసీబీ రైడ్ ః

సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణమూర్తి అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా గతంలో పనిచేసినప్పుడు ఎక్కువ అవినీతి ఆరోపణలు రావడంతో అప్పుడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అప్పుడు కూడా ప్రైవేట్ వ్యక్తుల వద్ద పెద్ద మొత్తంలో నగదు దొరికింది. అప్పుడు ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. దీంతో అప్పుడు ఆయన్ను అనంతపురం డిఐజి కార్యా లయానికి బదిలీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకుగ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా నియామకం అయ్యారు. తర్వాత కొన్ని నెలలకు ఆయన్ను డిప్యూటేషన్‌పై కడప జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకు తిరిగి అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికే వచ్చారు. పదవీ విరమణకు దగ్గర్లో ఉండటంతో ప్రతి డాక్యుమెంట్‌కు డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు బ లంగా ఉన్నాయి. ఇలాంటి సబ్ రిజి స్ట్రార్‌పై ఆ శాఖ ఉన్నతాది.కా రులు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

యాడికి సిఐ కార్యాలయాన్ని సందర్శించిన డిఎస్‌పి

మాట్లాడుతున్న డిఎస్‌పి గంగయ్య

యాడికి, జూలై 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిఐ కార్యాలయాన్ని గురువారం డిఎస్‌పి గంగయ్య సందర్శించారు. సిఐ శంకర్‌రెడ్డితో సమావేశమై మండల లోని శాంతిభద్రతల గురించి వివిధ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

ప్రశాంతి నిలయంలో గ్లోబల్ కౌన్సిల్ ప్రదర్శనశాల

గ్లోబల్ కౌన్సిల్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తి, జులై 06, ప్రభాతవార్త

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గ్లోబల్ కౌన్సిల్ ప్రదర్శన శాలను ప్రారంభించారు. గురువారం నాడు సత్సంగ్ హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్, చక్రవర్తి తదితరులు ప్రారంభించారు. శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్‌కు చెందిన అమెరికా, సౌత్‌ఆఫ్రికా, యు.కె., ఇటలీ, జపాన్, జర్మనీ నేపాల్ అనేక దేశాల ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

భగవాన్ శ్రీసత్యసాయి బాబా చూపించి మార్గంలో ప్రపంచ వ్యాప్తంగా ఉండే అనేక దేశాలలో సాయి భక్తులు సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, ఫోటో ప్రద ర్శనల ద్వారా స్టాళ్ళను ఏర్పాటు చేసి వాటి గురించి భక్తులకు వివరిం చారు. ప్రకృతి విపత్తులు, ఆరోగ్య విపత్తులు, అన్నార్థులకు వివిధ సమయాల్లో ఆప న్న హస్తం కోసం ఎదురు చూసి నక్షతగాత్రులకు సాయి భక్తులు అందించిన ఆపన్న హస్తం సేవల గురించి తెలి యజేశారు. ఖండాలు దాటి నఎల్లలు లేని అవధులు లేని సాయి ప్రేమ, సేవా నిరతిని సాయి భక్తులు చాటి చెప్తుండడం భగవాన్ సత్యసా యి బాబా భక్తుల మధ్యలో ఆత్మ స్వరూపుడై ఉన్నాడన్న దానికి నిదర్శనమని ఆర్.జె. రత్నాకర్ పేర్కొన్నారు.

వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి

-జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు మొఘల్ నూరుల్లా

మస్జిద్ ఎ కౌనేయిన్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా వక్ఫ్‌బోర్డుచైర్మన్, ముస్లింమైనారిటీలు

జామియా మసీదులో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జులై 06, ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధి.కారంలోకి వచ్చాకే ముస్లిం మైనారిటీల అభివృద్ధి సాధ్యమైందని, ఆ అభివృద్ధిని మైనారిటీలకు తెలియపరిచేందుకే 'హరిల్‌దిల్‌మే వైఎస్ఆర్.. .హంసబ్ జగన్‌కే సాథ్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు మొఘల్ నూరుల్లా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని హజరత్ మస్తాన్‌వలి దర్గా కమిటీ, మసీదుల మతపెద్దలతో గ్రామం లోని ఐదు మసీదులలో ఆయన పర్యటించి ముస్లిం మైనారిటీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువరు ఆయన దృష్టికి తాము ఎదుర్కొంటున్న సమస్యలను, ముస్లింలు పలు రంగాలలో వెనుకబడ్డ వైనా న్ని తీసుకెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, ప్రభు త్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధి కొరకు మసీదులు, మదరసాల అభివృద్ధి, సామాజికభద్రత, రాజకీయ ప్రాధాన్యత కల్పిం చడానికి ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గతడచి నాలు గేళ్ళలో డిప్యుటీ ద్వారా వివిధ పథకాల కింద 34,17, 199 లబ్ధిదారుల బ్యాం కు ఖాతాలకు రూ.11,896 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని, నాన్‌డిప్యూటీ క్రింద మైనారి టీలకు అనేక సంక్షేమాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సంక్షేమ పథకాలను ముస్లింలకు అందజేయడమేకాకుండా, రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగోన్మహన్ రెడ్డినే అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉపముఖ్యమంత్రి పదవిని ముస్లిం మైనారిటీలకు కేటాయించారని, శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ హోదాలో ముస్లిం మహిళకుల నూర్‌బాషాల కార్పోరేషన్, ముస్లిం సంచార జాతుల కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశారని, ఇప్పటి వరకు 32 వేల ఎకరాల వక్ఫ్ ఆస్తు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుండి 10వేలకు పెంచడం జరిగిందని, మౌజన్‌లకు 3 వేల నుండి 5 వేలకు పెంచివారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఈ సంద ర్భంగా ఆ యా మసీదులలో 'హర్‌దిల్‌మే వైఎస్ఆర్...హమ్‌సబ్ జగన్ కే సాథ్' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మసీదుల ముత వల్లీలు మస్జిదే కౌనేయిన్ ముతవల్లి అజీజ్ ఉర్ రహమాన్, మదీనా మస్జిద్ ముతవల్లీ నూరుల్లా, మక్కా మస్జిద్ ముతవల్లి రిటైర్డ్ లెక్చర్ హమీద్, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షులు షాన్‌షేట్, ఎంపిటిసి గొడ్డాల్ రఫి, ప్రభుత్వ ఖాజి మౌలానా అబ్దుల్ ఖయ్యుం, షాదీఖానా కమిటీ ఛైర్మన్ గొడ్డాల్ జాకీర్, మాణిక్యం ఆరీఫ్, ఆయా మసీదుల ఇమాం, మౌజన్‌లు, మతపెద్దలు పాల్గొన్నారు.

పార్టీ కోసం ఐక్యంగా కలిసి పనిచేద్దాం - ముఖ్యనేతలను కోరిన వేణురెడ్డి

మున్సిపల్ కార్యాలయంలో సమావేశమైన దృశ్యం

ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌ను కలిసిన వేణురెడ్డి

చౌళూరు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో

హిందూపురం, జూలై 6 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేద్దామని అందరూ సహకరించాలని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్టీ నూతన ఇన్‌చార్జ్‌గా దీపికారెడ్డి నియమితులైన క్రమంలో గురువారం వేణురెడ్డి తదితరులు పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని నివాసానికి వెళ్లి ముస్లిం మతపెద్దలు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులతో భేటీ అయ్యారు. తదుపరి ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్ కార్యాలయానికి వెళ్లి మాట్లాడారు. సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి చాంబర్‌లో వైసిపి కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లతో సమావేశాన్ని జరిపారు. ఈ సమావేశానికి 20 మందికిపైగా మున్సిపల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. వార్డుల్లో అభివృద్ధి పనులు, పార్టీ పటిష్టతకు తమ నుండి పూర్తి స్వేచ్ఛ వుంటుందని ఈ సందర్భంగా వేణురెడ్డి వారికి స్పష్టం చేశారు. అనంతరం మండలంలోని చౌళూరు గ్రామానికి బాబుౌండ్డితో కలిసి వెళ్లారు. దివంగత నాయకులు రామకృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. తదుపరి రెడ్డి సోదరి, వైసిపి నాయకురాలు మధుమతిరెడ్డి, ఇతర కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు. కాగా వివిధ నాయకులతో భేటీ అయిన సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నియోజక వర్గంలో వున్న పార్టీ విభేదాలు పక్కన పెట్టి రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడం, హిందూపురంలో వైసిపి జెండా ఎగురవేయడం లక్ష్యంగా కలిసి పనిచేద్దామని ఇందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, బిఒ ధనుంజయరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫుల్లా, మద్దన జయప్ప, కొట్నూరు మల్లికార్జున, పలువురు కార్పోరేషన్ల డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిహారమా - పరిహాసమా రైతుల గొడుపట్టని సీఎం - కాలవ ధ్వజం

మాట్లాడుతున్న కాలవ

రాయదుర్గం,జూలై 6.ప్రభాతవార్త: అరకోర పంటనష్ట పరహారమిచ్చి సీఎం జగన్ రెడ్డి రైతుల జీవితాలతో పరిహాస మాడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు.రాయదుర్గం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పంటల భీమా వివరాలు చూస్తే కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయ న్నారు.జిల్లా వ్యాప్తంగా వాతావరణ భీమా కింద కేవలం రూ.213 కోట్లు మంజూరైందన్నారు.2017లో టీడీపీ ఆయాంలో ఉమ్మడి అనంతపురం జి ల్లాకు దాదాపు రూ.1100 కోట్ల సహాయాన్ని అందించా ము.ఈ సారి పంటల నష్ట పోయిన రైతులకు చాలా తక్కువ మొత్తం పరిహా రంగా అందుతోందన్నారు.డి.హీరేహాల్ మండలం,హులికల్లు గ్రామంలో 20 మంది రైతులకు కేవలం రూ.3,148 ఆందడం చూస్తే పరస్థితి అర్థమవు తుందన్నారు.సదరు గ్రామంఓ రామాంజి,తిప్పేస్వామి నాగేంద్ర అనే టమాటా రైతులకు కేవలం రూ.15 అందిందన్నారు. హనుమంతప్ప అనే రైతు రెండు ఎకరాల్లో టమోటా పంట నష్టపోతే కేవలం రూ.246 అందిస్తే దాన్ని పరిహారమనాలా? అని కాలవ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నగదును బ్యాంకుల్లో ఎలా డ్రా చేసుకోవాలో పాపం రైతులకు అర్థం ఆవడం లేదన్నారు .కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ,పదుల,వందల రూపాయలను పంచడానికి ఏకంగా ముఖ్య మంత్రి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి రావడమేమిటని నిలదీశారు.పంటలను నష్టపోయిన రైతులను అవమానించడానికి జిల్లాకు వస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ రైతులకు అడుగడుగునా అన్యాయం చేమడంతో పాటు బూట